APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి సంపుటి 20 సంచిక 34 శనివారం 17 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల- 5 రూ

## జనాభా గణన--2027 శిక్షణన్ను సద్వినియోగం చేసుకోవాలి




3లో

## నిజాలు రాస్తే థర్డ్ డిగ్రీ ప్రయోగించడం సిగ్గుచేటు..?



4లో

# భక్తులకు సౌకర్యాలే ప్రాధాన్యం.



2లో

- భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు.
  అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలి
- రైతులకు, యువతకు మెరుగైన అవకాశాలు లభించాలి.
- రాష్ట్ర సమాచార, గృహనిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి

# ఎంపీ మిథున్‌కు మాజీ సీఎం వైఎస్ జగన్ ఫోన్

అమరావతి, భీమోదయం:
స్థానిక సంస్థల ఎన్నికలు నామినేషన్ సందర్భంగా శుక్రవారం పుంగనూరు లో జరిగిన దాడి ఘటనపై ఎంపీ మిథున్ రెడ్డి కి వైఎస్ జగన్ ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు సజావుగా జరపాలన్న ఉద్దేశం చంద్రబాబుకు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.





2లో

# సింగరేణి స్కామ్‌లపై ఎంక్వైరీకి రెడీ..

- దమ్ముంటే జడ్జికి లేఖ రాయి.. • సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్
- నీ సర్కార్ అక్రమాలను బట్టబయలు చేస్తా.. • కేటీఆర్ సవాల్





హైదరాబాద్, **నీలగిరి వార్త:**
సింగరేణి సంస్థలో స్కామ్‌లపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. జడ్జికి రేవంత్‌రెడ్డి లేఖ రాస్తే తాను పూర్తి ఆధారాలు సమర్పిస్తానని తేల్చిచెప్పారు. 'బొగ్గు అంశంలోనే కాదు.. నువ్వు చేసిన అక్రమాలు, నీ బామ్మర్ది సృజన్‌రెడ్డి సింగరేణిలో కొల్లగొట్టిన రూ. 10 వేల కోట్ల కుంభకోణం, నువ్వు చేసిన పవర్ స్కామ్, విదేశీ బొగ్గు కొనుగోలు పేరిట సాగుతున్న కమీషన్ల బాగోతాన్ని కూడా బయటపెట్టేందుకు సిద్ధం' అని ప్రకటించారు. 'సింగరేణి నిండా కుంభకోణాలున్నాయని మొన్న లేఖ రాసిన.. అంతకుముందు రోజు బహిరంగ సభలో బయటపెట్టిన.. కానీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొన్న అడ్డగోలుగా మాట్లాడి స్కామ్‌లను కప్పిపుచ్చుకొనేందుకు యత్నించారు' అని మండిపడ్డారు. ఇప్పుడు ఏటా 70 వేల మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసిన సంస్థను కాదని విదేశాల నుంచి బొగ్గు దిగుమతి చేసుకొనేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణిని బొందపెట్టి కమీషన్ల కోసం ఆస్ట్రేలియా, ఇండోనేషియా నుంచి బొగ్గు దిగుమతి చేసుకొనేందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో 24 గంటల కరెంట్ ఇచ్చి తెలంగాణకు వెలుగులు పంచిన సిరుల సింగరేణిని బదనాం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. 'సంస్థను సంక్షోభంలోకి నెట్టి అంతా ఆగమైన తర్వాత కరెంట్ కొనాలి.. బొగ్గు తేవాలి.. సింగరేణి బొగ్గు వద్దు..భారతదేశం బొగ్గు వద్దు.. విదేశీ బొగ్గు ముద్దు' అని అంటున్నారని దెప్పిపొడిచారు.

మిగతా 2లో

## ప్రతి రక్తదాతా...
# జీవదాతే

-పేదల జీవితాలకు ఎన్టీఆర్ ట్రస్ట్ భరోసా
-నారా భువనేశ్వరి




విజయవాడ, **నీలగిరి వార్త**
రక్తదానం కేవలం దానం మాత్రమే కాదని, మరో మనిషి జీవితానికి ఇచ్చే భరోసా అని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. చికిత్స సమయంలో రక్తం అవసరమైన కుటుంబం పడే ఆందోళనను అర్థం చేసుకుని, పేద రోగులకు అండగా నిలవాలనే సంకల్పంతో విజయవాడలో ఆధునిక రక్తనిధి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విజయవాడలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తలసేమియా కేర్ సెంటర్, రక్తనిధి కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు.

మిగతా 2లో



## ఘనంగా 'పండుగ సాయన్న'
# ఆడియో ఆవిష్కరణ

- ప్రజా పోరాట వీరుడి చరిత్రను భావితరాలకు అందించాలి
- ఆడియోను ఆవిష్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ ఈటల రాజేందర్, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్
- పండుగ సాయన్న త్యాగాలు, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం: ఎంపీ ఈటల రాజేందర్

హైదరాబాద్ అక్టోబర్ 16:**నీలగిరి వార్త**
ప్రజా పోరాట వీరుడిగా, తెలంగాణ రాబిన్ హుడ్‌గా గుర్తింపు పొందిన పండుగ సాయన్న పోరాట చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. ప్రజల కోసం ఆయన చేసిన పోరాటాలు, చూపిన ధైర్యసాహసాలు, త్యాగాలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించిన 'పండుగ సాయన్న' ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.

- మిగతా 2లో పేజిలో



# రూ. 50 వేలకు మించి క్యాష్ ఉంటే సీజ్

అమరావతి, భీమోదయం:
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఆధారాలు లేకుండా రూ. 50 వేలకు మించి నగదు తీసుకెళ్లడంపై నిషేధం విధించింది. ప్రార్థనా స్థలాలను ప్రచారానికి వాడటం, విద్వేషపూరిత ప్రసంగాలు చేయడం, ఓటర్లకు నగదు, మద్యం పంపిణీ చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించింది. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆదేశించింది.

## రోహిత్ వేముల' ముసాయిదా
# బిల్లు సిద్ధం చేయండి

మిగతా 2లో

**అధికారులకు ఉపముఖ్యమంత్రి భట్టి ఆదేశం**



హైదరాబాద్, **నీలగిరి వార్త**
రోహిత్ వేముల తెలంగాణ ముసాయిదా బిల్లును మూడు నెలల్లోగా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఆదేశించారు. బిల్లు కోసం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయడంతోపాటు, న్యాయ, విద్యా, హోంశాఖలు, యూజీసీ భాగస్వామ్యంతో కసరత్తు చేస్తున్నట్టు తెలిపారు. విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల హకులను పరిరక్షిస్తూ, కులం, సామాజిక నేపథ్యం ఆధారంగా వివక్షకు తావులేకుండా సమగ్ర చట్టాన్ని రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ప్రతిపాదిత 'రోహిత్ వేముల తెలంగాణ బిల్లు'కు సంబంధించి డిప్యూటీ సీఎం అధ్యక్షతన క్యాబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేసింది. ఆ కమిటీ సచివాలయంలో శుక్రవారం ప్రత్యేకంగా సమావేశమైంది.

# సొసైటీల్లోని నిధులపై కాంగ్రెస్ పెద్దల కన్ను

- సహకార సంఘాల పాలకవర్గ నామినేటెడ్ పద్ధతిని అడ్డుకుంటాం
- సొసైటీ చైర్మన్లకు కేటీఆర్ హామీ
- పీఏసీఎస్‌లకు ఎన్నికలు పెట్టేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురండి
- రైతులకు పంట రుణాలూ ఇవ్వలేని దుస్థితిలో సహకార బ్యాంకులు
- కేటీఆర్‌కు పీఏసీఎస్ అధ్యక్షుల వినతి



హైదరాబాద్/మేడ్చల్, అక్టోబర్ 16**నీలగిరి వార్త**
సొసైటీల్లోని నిధులపై కాంగ్రెస్ పెద్దల కన్నుపడిందని, సహకార సంఘాల పాలకవర్గ నామినేటెడ్ పద్ధతిని న్యాయవ్యవస్థ ద్వారా అడ్డుకొని తీరుతామని సంఘాల చైర్మన్లకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు.

మిగతా 2లో



# రాయచోటి అభివృద్ధిపై చర్చకు రావాలి

-శ్రీకాంత్‌రెడ్డికి మండిపల్లి సవాల్

- రూ.450 కోట్లతో జల్ జీవన్ మిషన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి
- కార్యకర్తలను రెచ్చగొట్టి ఉద్రిక్తతలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు.

2లో

# ప్రతి రక్తదాతా... జీవదాతే

ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ విజయవాడ ప్రజలకు సేవ, నమ్మకం, భరోసాకు చిరునామాగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ భవనం నిలుస్తుందని చెప్పారు. ఈ రక్తనిధి కేంద్రాన్ని నగర ప్రజలకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. ఇది కేవలం భవనం మాత్రమే కాదని, పేద రోగుల జీవితాలకు వారధి అని పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. స్వర్గీయ ఎన్టీఆర్‌కు ప్రజలంటే అపారమైన ప్రేమ ఉండేదని, ప్రజల కోసం పనిచేయడమే ఆయన జీవితంలో భాగమని భువనేశ్వరి తెలిపారు. సామాన్యుడి జీవన ప్రమాణాలు మెరుగుపడాలని, సమాజంలోని చివరి వ్యక్తికి సైతం మెరుగైన జీవితం అందాలని ఆయన ఆకాంక్షించేవారని చెప్పారు. ఎన్టీఆర్ ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్‌ను స్థాపించారని వివరించారు. 29 ఏళ్లుగా ఆరోగ్యం, విద్య, మహిళా సాధికారత, జీవనోపాధి, స్వచ్ఛమైన తాగునీరు తదితర రంగాల్లో ట్రస్ట్ సేవలందిస్తోందన్నారు. ఇన్ని సేవలు చేసినప్పటికీ, ఇంకా చేయాల్సింది ఎంతో ఉందని తాను నమ్ముతున్నట్లు చెప్పారు. మేనేజింగ్ ట్రస్టీగా ఈ సేవా కార్యక్రమాల్లో భాగస్వామిని కావడం తన అదృష్టమన్నారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఏ ఒక్కరికో పరిమితమైన సంస్థ కాదని, సేవ చేయాలనే మనసున్న ప్రతి ఒక్కరిదని పేర్కొన్నారు. ప్రజల నమ్మకంతో నిర్మించిన ఈ సేవా సంస్థలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

**ప్రజల వద్దకే వైద్య సేవలు:**

ఆరోగ్య రంగంలో ట్రస్ట్ విస్తృతంగా సేవలందిస్తోందని నారా భువనేశ్వరి చెప్పారు. సంజీవని మొబైల్ క్లినిక్స్ ద్వారా ప్రజల వద్దకే వైద్య సేవలను తీసుకెళ్తున్నామని, రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని నియోజకవర్గాల్లో పేదలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఎన్టీఆర్ ఆరోగ్య రథాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా గిరిజన, మారుమూల ప్రాంతాల్లో ఉచితంగా వైద్యం, ఔషధాలు అందిస్తున్నట్లు వివరించారు. ఎన్టీఆర్ సుజల కార్యక్రమం ద్వారా వివిధ ప్రాంతాల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగు నీటిని అందిస్తున్నామని చెప్పారు. ఎంత మందికి సేవలందించామనేది అంకెల్లో లెక్కించడం కంటే, ప్రజల జీవితాల్లో ఎంతటి మార్పు తీసుకు రాగలిగాం అన్నదే తమకు ముఖ్యమని స్పష్టం చేశారు. విద్య రంగంలోనూ సేవలను విస్తరిస్తున్నామని భువనేశ్వరి తెలిపారు. పేద విద్యార్థులను భవిష్యత్తులో సమాజానికి అవసరమైన వ్యక్తులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. మహిళా సాధికారత కోసం ట్రస్ట్ విస్తృతంగా పని చేస్తోందని, మహిళలకు కేవలం శిక్షణ ఇవ్వడమే కాకుండా కుటుంబానికి అండగా నిలవగలం అనే ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నామని వివరించారు. స్త్రీశక్తి హస్తకళా స్టోర్ ద్వారా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి విపత్తుల సమయం లోనూ ట్రస్ట్ బాధితులకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. వరదలు, తుఫాన్లతో పాటు కోవిడ్ సమయంలోనూ విస్తృతంగా సేవలు అందించామని చెప్పారు. కష్ట కాలంలో ఒక మనిషికి మరో మనిషి అండగా నిలవాలన్నదే తమ ఆలోచన అని తెలిపారు.

## ఎంపీ మిథున్‌కు మాజీ సీఎం వైఎస్ జగన్ ఫోన్

అమరావతి,స్థానిక సంస్థల ఎన్నికలు నామినేషన్ సందర్భంగా శుక్రవారం పుంగనూరు లో జరిగిన దాడి ఘటనపై ఎంపీ మిథున్ రెడ్డికి వైఎస్ జగన్ ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు సజావుగా జరపాలన్న ఉద్దేశం చంద్రబాబుకు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండున్నరేళ్ల పరిపాలనపట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకత.. ఓటమి భయంతోనే అరాచకాలు, దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. హింసా రాజకీయాలు చంద్రబాబుకు కొత్తేమీ కాదన్న వైఎస్ జగన్ రాష్ట్రాన్ని జంగిల్ రాజ్‌లా మార్చారన్నారు. లోక్‌సభలో పార్టీ నాయకుడికే భద్రతలేని పరిస్థితులు చూస్తున్నాం. చంద్రబాబు అధికార దుర్వినియోగంతో పోలీసులను వాడుకుని అక్రమాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

దాడులు జరుగుతున్న పోలీసు వ్యవస్థ నిస్తేజంగా ఉండిపోతోంది. ఈ అన్యాయాలను సమర్థంతంగా ఎదుర్కొంటాం. చట్టపరంగా అన్ని రకాలుగా పోరాటం చేస్తాం. ధైర్యం, సహనంతో ఈ ఎన్నికలను ఎదుర్కొంటాం. రాష్ట్రంలో పరిస్థితులను, పారామిలటరీ బలగాలతోనే ఎన్నికలు సజావుగా సాగుతాయనే విషయాన్ని కోర్టుల ముందు ఉంచుతామని తెలిపారు. హింసతో రాష్ట్రాన్ని నాశనంచేస్తున్న చరిత్ర చంద్రబాబుదని వైఎస్ జగన్ విమర్శించారు.

## ఎంపీ మిథున్‌కు మాజీ సీఎం వైఎస్ జగన్ ఫోన్

రెండున్నరేళ్ల పరిపాలనపట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకత.. ఓటమి భయంతోనే అరాచకాలు, దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. హింసా రాజకీయాలు చంద్రబాబుకు కొత్తేమీ కాదన్న వైఎస్ జగన్ రాష్ట్రాన్ని జంగిల్ రాజ్‌లా మార్చారన్నారు. లోక్‌సభలో పార్టీ నాయకుడికే భద్రతలేని పరిస్థితులు చూస్తున్నాం. చంద్రబాబు అధికార దుర్వినియోగంతో పోలీసులను వాడుకుని అక్రమాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.దాడులు జరుగుతున్న పోలీసు వ్యవస్థ నిస్తేజంగా ఉండిపోతోంది. ఈ అన్యాయాలను సమర్థంతంగా ఎదుర్కొంటాం. చట్టపరంగా అన్ని రకాలుగా పోరాటం చేస్తాం. ధైర్యం, సహనంతో ఈ ఎన్నికలను ఎదుర్కొంటాం. రాష్ట్రంలో పరిస్థితులను, పారామిలటరీ బలగాలతోనే ఎన్నికలు సజావుగా సాగుతాయనే విషయాన్ని కోర్టుల ముందు ఉంచుతామని తెలిపారు. హింసతో రాష్ట్రాన్ని నాశనంచేస్తున్న చరిత్ర చంద్రబాబుదని వైఎస్ జగన్ విమర్శించారు.

## ఘనంగా 'పండుగ సాయన్న
# ఆడియో ఆవిష్కరణ

కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా హాజరై ఆడియోను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ పండుగ సాయన్న ప్రజల కోసం చేసిన పోరాటాలను, ఆయన జీవిత విశేషాలను నేటి తరానికి తెలియజేయడం అభినందనీయమన్నారు. ఆయన ధైర్యసాహసాలు, ప్రజాసేవ, త్యాగాలను భావితరాలకు అందించాలనే సంకల్పంతో ఆడియోను రూపొందించిన నిర్వాహకులు, నిర్మాతలను ప్రత్యేకంగా అభినందించారు.చరిత్రలో నిలిచిపోయిన ప్రజా పోరాట యోధుల జీవితాలను ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు పరిచయం చేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పండుగ సాయన్న జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్



ముదిరాజ్, జగన్ మోహన్ రావు, చొప్పరి శంకర్, ఊపిరి నారాయణ, కార్యక్రమ నిర్వాహకులు, నిర్మాతలు ఆగం పండు (బాచుపల్లి మాజీ కార్పొరేటర్, మాజీ సర్పంచ్), ఆగం రాజు, ముదిరాజ్ ప్రజాప్రతినిధులు తలారి మల్లేష్, సామల హేమ, వీకే మహేష్, మండల వరలక్ష్మి, పిట్ల నాగేష్ ముదిరాజ్, రాస వెంకటేష్ ముదిరాజ్, గరిగె శేఖర్ ముదిరాజ్, వి. దీపిక ముదిరాజ్‌తో పాటు ముదిరాజ్ సంఘాల నాయకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటి అభివృద్ధిపై చర్చకు రావాలి

### -శ్రీకాంత్‌రెడ్డికి మండిపల్లి సవాల్

రాయచోటి, రాయచోటి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సవాల్ విసిరారు. నేను చేసిన పనులు నేరుగా ప్రజల ముందే చూపిస్తా.. గతంలో నువ్వు చేసిన పనులేంటో చూపించే దమ్ముందా? అని ఆయన ప్రశ్నించారు.

రాయచోటిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ తీరును ఎండగడుతూ, తమ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను గణాంకాలతో సహా వివరించారు.

గత 25 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. రూ.450 కోట్లతో జల్ జీవన్ మిషన్ కింద ఆరు మండలాలకు తాగునీటి ప్రాజెక్టు, రూ.420 కోట్ల అంచనాతో 25 వేల ఎకరాలకు సాగునీరందించే శ్రీనివాసపురం రిజర్వాయర్ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అమృత్ పథకం నిధులను వెనక్కి పంపించిందని ఆయన విమర్శించారు.

ఎన్నికలు రాగానే శ్రీకాంత్‌రెడ్డి కార్యకర్తల పేరుతో చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. వైసీపీ శ్రేణులను రెచ్చగొట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అధికారం కోల్పోయాక రాయచోటి మొహం చూడని వ్యక్తి ఇప్పుడు నీతులు చెబుతున్నారు. నీకు దమ్ముంటే రానున్న 40 రోజులు ఇక్కడే ఉండి కార్యకర్తలకు అండగా నిలబడు అని సవాల్ చేశారు

. తాను 22 ఏళ్లుగా ప్రజల్లో ఉంటూ కష్టపడి ఈ స్థాయికి వచ్చానని, ఎవరి కాళ్లూ పట్టుకోలేదని రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# రోహిత్ వేముల' ముసాయిదా బిల్లు సిద్ధం చేయండి

మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరయ్యారు. ప్రతిపాదిత బిల్లు రూపకల్పనకు అనుసరించాల్సిన విధానం, కమిటీ కూర్పు, న్యాయపరమైన అంశాలు, వివిధవర్గాలతో సంప్రదింపుల ప్రక్రియపై విస్తృతతంగా చర్చించారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రాథమిక ముసాయిదాను 3 నెలల్లోగా సిద్ధం చేసి సీనియర్ సివిల్ సర్వెంట్ల కమిటీ (సీఎస్‌సీ)కి సమర్పించాలని సూచించారు.

'రోహిత్ వేముల చట్ట రూపకల్పన ప్రక్రియకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ(ఎస్‌సీడీడీ) నాయకత్వం వహించాలని, అవసరమైన సంబంధిత శాఖలు, సంస్థలకు కమిటీలో ప్రాతినిధ్యం కల్పించాలని, న్యాయశాఖను భాగస్వామిగా చేర్చి వీలైనంత త్వరగా కార్యాచరణ ప్రారంభించాలని ఆదేశించారు. అవసరమైన న్యాయపరమైన, సాంకేతిక అంశాల్లో నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం సహకారం తీసుకోవాలని నిర్ణయించారు.

# భక్తులకు సౌకర్యాలే ప్రాధాన్యం

విజయవాడ ఇంద్రకీలాద్రి, అమ్మవారి దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడికి సంతృప్తికరమైన దర్శనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర సమాచార, గృహనిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శుక్రవారం అమ్మవారి దర్శనం అనంతరం ఇంద్రకీలాద్రి మీడియా పాయింట్ వద్ద మంత్రి తొలుత ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.గతంలో మూలా నక్షత్రం రోజున శ్రీ కనకదుర్గమ్మవారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చేవారని, క్యూ లైన్లలో గంటల తరబడి వేచి ఉండటంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని మంత్రి గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, దర్శన ప్రక్రియను మరింత సులభతరం చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఈ ఏడాది దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో దసరా మహోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే సామాన్య భక్తులు సైతం ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా, ప్రశాంతంగా, తృప్తిగా దర్శనం చేసుకుని తమ ఇళ్లకు తిరిగి వెళ్లాలన్న సత్సంకల్పంతో ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.దసరా ఉత్సవాల సమయంలో భక్తుల రద్దీ అధికంగా ఉన్నప్పటికీ, వారికి అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. భక్తుల సౌకర్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఉత్సవాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.

## సొసైటీల్లోని నిధులపై కాంగ్రెస్ పెద్దల కన్ను

వివిధ జిల్లాల నుంచి వచ్చిన సొసైటీ చైర్మన్లు తెలంగాణ భవన్‌లో శుక్రవారం కేటీఆర్‌ను కలిశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సహకార సంఘాలకు నామినేటెడ్ పద్ధతిలో పాలకవర్గాన్ని ఏర్పాటు చేయడం సరికాదని చెప్పారు.

బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ కృషి వల్లే సహకార సంఘాలు అభివృద్ధి చెందాయని గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పడిన సమయంలో సహకార సంఘాల్లో రూ.13 వేల కోట్లు ఉంటే తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో 73 వేల కోట్ల నిధులకు చేరాయని తెలిపారు. సహకార సంఘాల సభ్యులు, రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 908 సొసైటీల్లో రూ.కోటి నుంచి రూ.50 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉన్నాయని, ఆ నిధులపై కాంగ్రెస్ పెద్దల కన్ను పడిందని ఆరోపించారు. రాష్ట్రంలోని సహకార సంఘాలు,

సహకార బ్యాంకులకు వెంటనే ఎన్నికలు నిర్వహించేలా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కేటీఆర్‌ను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు కోరారు.సహకార రంగం ఎదురొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు. వారి విజ్ఞప్తిపై స్పందించిన కేటీఆర్ ఎన్నికల కోసం సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ల రాష్ట్ర ఫోరం నాయకులు కొండూరి రవీందర్‌రావు, నలిమెల అశోక్, మధుకర్, మురళి, పరమేశ్వర్‌రెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, రాజుయాదవ్, మేడ్చల్ డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, టీఎస్‌టీవోబీ మాజీ చైర్మన్ రవీందర్‌రావు, సహకార సంఘాల జేఏసీ నేత అశోక్ తదితరులు ఉన్నారు.

# సింగరేణి స్కామ్‌లపై ఎంక్వైరీకి రెడీ..

సింగరేణిలో టన్నుకు రూ.3,800 చొప్పున కోల్‌ను వదిలిపెట్టి టన్నుకు రూ.10 వేల నుంచి 12 వేల కమీషన్లు దండుకొనేందుకు యత్నిస్తున్నారని దుయ్యబట్టారు. శుక్రవారం తెలంగాణభవన్‌లో నర్సంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి ఆయన సతీమణి పెద్ది స్వప్న, విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి కేటీఆర్ నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పెద్దిని పోరాట స్ఫూర్తిగా తీసుకొని పార్టీ నాయకులందరూ కలిసికట్టుగా ముందుకెళ్లి నర్సంపేట గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

రేవంత్ ఈఎంఈ సీఎం

'రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు.. ఈఎంఐ ముఖ్యమంత్రి' అని కేటీఆర్ ఎద్దేవాచేశారు. ప్రతినెలా ఢిల్లీ పెద్దలకు కప్పంగట్టి తన పదవిని రెన్యువల్ చేయించుకుంటున్నారని దెప్పిపొడిచారు. కప్పం కట్టకుంటే రికవరీ ఏజెంట్ లాంటి తెలంగాణలోని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ఆయన సీఎం కుర్చీని గుంజి పడేస్తాడని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి నుంచి ఈఎంఐలు కట్టించుకొనేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం ఏఐసీసీ జనరల్ సెక్రటరీని నియమించిందని, కప్పంకట్టి పదవిని కాపాడుకొనేందుకే తెలంగాణ సంపదను రేవంత్ లూటీ చేస్తున్నాడని నిప్పులు చెరిగారు.

ఏపీలో జల పండుగ.. ఇక్కడ జల గండం.. 700 కిలోమీటర్ల దూరంలోని కుప్పం నియోజకవర్గానికి చంద్రబాబు నీళ్లు తీసుకెళ్తుంటే అడ్డుకోవాల్సిన రేవంత్‌రెడ్డి కండ్లప్పగించి చూశారని కేటీఆర్ దుయ్యబట్టారు. 'తెలంగాణ నుంచి కిందికిపోయిన నీళ్లతో ఆంధ్రప్రదేశ్‌లో జల పండుగ కనిపిస్తున్నది.. కానీ తెలంగాణ మాత్రం జలగండంలో చిక్కుకున్నది..ఇందుకు రేవంత్ సర్కార్ అసమర్థతే కారణం' అని విమర్శలు గుప్పించారు. ఎల్ నినో వచ్చిందని మన ముఖ్యమంత్రి చేతులెత్తేస్తున్నాడని దుయ్యబట్టారు.ఎల్ నినో దేశమంతటా ఉన్నదని, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలోనూ ఉన్నదని చెప్పారు. అక్కడి ప్రభుత్వాలు కరువు సన్నద్ధత చర్యల్లో నిమగ్నమవుతుంటే రేవంత్‌రెడ్డి మాత్రం ప్రజాధనాన్ని లూటీ చేయడంలో బిజీగా ఉన్నాడని ఎద్దేవాచేశారు. ఏపీ సీఎం 700 కిలోమీటర్ల దూరంలోని కుప్పందాకా నీళ్లు తీసుకుపోయారని, 400 టీఎంసీలను పట్టిసీమ పంపులతో ఎత్తిపోస్తున్నారని, పోతిరెడ్డిపాడు నుంచి ఆంధ్రా ప్రాజెక్టులన్నింటినీ నీళ్లతో నింపుకొంటున్నారని గుర్తుచేశారు.ఏపీ సీఎం చంద్రబాబు 700 కిలోమీటర్ల దాకా నీళ్లు తీసుకెళ్తే..మన ముఖ్యమంత్రికి మాత్రం 70 కిలోమీటర్ల దూరంలోని మహబూబ్‌నగర్‌కు కూడా నీళ్లు తీసుకెళ్లడం చేతగావడం లేదని చురకలంటించారు. కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టుల నుంచి నీటి ఎత్తిపోతలతో ప్రస్తుత దుర్భిక్షంలోనూ తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుండేదని చెప్పారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యం

**ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం**

**శాతవాహన యూనివర్సిటీ చౌరస్తాలో ఘనంగా 'రోడ్డు భద్రత వారోత్సవాలు'**



కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవం 'సేవా సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీ చౌరస్తాలో 'రోడ్డు భద్రత వారోత్సవాల' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ప్రోగ్రాంకు బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం ముఖ్య అతిథులుగా హాజరై, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు భద్రతపై వాహనదారులకు, ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని,. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రతి ఒక్కరూ తమ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడుకోవచ్చు అన్నారు. "హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, పరిమితికి మించి వేగంతో వెళ్లకుండా ఉండడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని, ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే రోడ్డు ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించగలమన్నారు. బైక్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో , ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, ఓ బి సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందికట్ల సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి ఆడిచర్ల రాజు, ఓబీసీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పెరక సురేష్ ,వెస్ట్ జోన్ అధ్యక్షులు జాడి బాల్ రెడ్డి, రాచకొండ కొమురయ్య, గుజ్జ శ్రీనివాస్ , హరీష్,గర్దాస్ సతీష్, వంగల రవి గోపాల్, టంగుటూరు రాజ్ కుమార్, ముత్యాల రవీందర్, నరాల రాజశేఖర్, పొన్నం రాము, కొట్టాల మల్లేష్, శ్రీవర్తి ప్రవీణ్, పనికిరా రమేష్ తదితరులు పాల్గొన్నారు

# జనాభా గణన--2027 శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**జనాభా గణనను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లాలో జనాభా గణన--2027 రెండవ దశకు సంబంధించి సెన్సెస్ ఛార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకులకు రెండు రోజుల శిక్షణా తరగతులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 16, 17 తేదీల్లో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో జిల్లాలోని 25 మండలాలు, 4 మున్సిపాలిటీలకు చెందిన సిబ్బంది పాల్గొంటున్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, జనాభా గణన అత్యంత కీలకమైన జాతీయ కార్యక్రమమని, ఇందులో ప్రతి వివరాన్ని ఖచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు. శిక్షణా తరగతులను సిబ్బంది సద్వినియోగం చేసుకొని, జనాభా గణనకు సంబంధించిన విధివిధానాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సమయంలో నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.
శిక్షణలో భాగంగా జనాభా గణనకు సంబంధించిన 40 రకాల ప్రశ్నలు, వాటి ద్వారా సమాచార సేకరణ విధానం, స్వీయ గణన ప్రక్రియ, సి.ఎం.ఎం.ఎస్. పోర్టల్‌లో చేపట్టాల్సిన సాంకేతిక ప్రక్రియలపై మాస్టర్ ట్రైనర్లు అవగాహన కల్పిస్తున్నారు. క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి రఘునందన్, జిల్లా గణాంకాల అధికారి కార్యాలయానికి చెందిన మాస్టర్ ట్రైనర్లు భుక్య రవికుమార్, ఏ.ఆర్. యుగంధర్ బాబు, సెన్సెస్ ఛార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకులు తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ కమిషనరేట్ లో ఆటపాటలతో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసు కానిస్టేబుళ్ల నుంచి మొదలుకొని ఉన్నతాధికారుల కోసం గురువారం సాయంత్రం హనుమకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవితతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీస్ కమిషనర్ సెంట్రల్ జోన్ డీసీపీలు స్వయంగా సంప్రదాయ పాటలను ఆలపిస్తూ, మహిళా సిబ్బందితో కలిసి నృత్యాలు చేస్తూ మహిళా పోలీసు సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మనం ఎంత ఆధునిక జీవనశైలికి అలవాటు పడినా, మన మూలాలను, సంస్కృతి సంప్రదాయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ మరచిపోకూడదని పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిర్విరామంగా బాధ్యతలు నిర్వర్తించే పోలీసు సిబ్బందికి ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్లాదాన్ని, మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని, హైదరాబాద్ వంటి మహానగరాలతో పోలిస్తే వరంగల్‌లోనే బతుకమ్మ ఉత్సవాలను ఎంతో ఘనంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటుతూ ఎంతో ఉత్సాహాన్ని కలిగిస్తున్నాయని పోలీస్ కమిషనర్ అన్నారు.
ఉత్తమ బతుకమ్మలకు బహుమతుల ప్రదానం
వివిధ రకాల సహజసిద్ధ పూలతో ఆకర్షణీయంగా బతుకమ్మను తయారు చేసిన బరోసా సెంటర్ సిబ్బంది కి మొదటి బహుమతిని ఇస్తూ అలాగే బతుకమ్మ పాటలను పాడిన సుబేదారి పోలీస్ స్టేషన్కు చెందిన మహిళా కానిస్టేబుల్ స్వప్నను కమిషనర్ అబినందిస్తూ, ఆమెకు ప్రత్యేక బహుమతి ప్రధానం చేశారు.
సంప్రదాయానికి అనుగుణంగా, వినూత్న రీతిలో పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నీటి కొలనులో మహిళా సిబ్బంది తమ బతుకమ్మలను నిమజ్జనం చేస్తూ భక్తిశ్రద్ధలతో గంగాప్రవేశం నిర్వహించి, గౌరమ్మకు భక్తిపూర్వకంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పోలీస్ కమిషనర్ యన్. శ్వేత ఐపిఎస్ కి, సెంట్రల్ జోన్ డిసిపి ధార కవితకి, అడిషనల్ డిసిపి(పరిపాలన) రాయల ప్రభాకర్ రావు కి, అడిషనల్ డిసిపి (ఎఆర్) సురేష్ కి, అడిషనల్ డిసిపి (ఎఆర్) వేముల శ్రీనివాస్ కి, అడ్మిన్ ఆర్ఐ స్పర్జన్ రాజ్, వెల్ఫేర్ ఆర్ఐ సతీష్, యం.టి ఆర్ఐ శ్రీదర్, ఆర్ ఎస్సై శ్రావణ్ మిగతా సిబ్బందికి మహిళా సిబ్బంది ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అన్నపూర్ణేశ్వరిగా శాలినీనగర్ పోచమ్మ.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
చారిత్రక ఓరుగల్లు నగరంలోని శాలినీనగర్ లేబర్ కాలనీ పోచమ్మ దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు అమ్మవారు నయనానందకరమైన శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి దివ్య అలంకారంలో భక్తజనకోటికి దర్శనమిచ్చి పునీతులను చేశారు. లోకకల్యాణార్థం ఆలయ ప్రధాన అర్చకులు ఈగ ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణల నడుమ విశేష అభిషేకాలు, పూజాదికాలు శాస్త్రోక్తంగా, కనులపండువగా నిర్వహించారు. దీక్షాధారణ చేసిన భక్తులకు పురోహితులు నియమనిబంధనలను విశదీకరిస్తూ వారిలో ఆధ్యాత్మిక చింతనను మరింతగా పెంపొందించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో యువత సైతం ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొని దైవసేవలో తరించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.
వైభవంగా జరిగిన అమ్మవారి గ్రామోత్సవం:
కాగా, గురువారం సాయంత్రం శాలినీనగర్‌లో అమ్మవారి గ్రామోత్సవం (నగర ఊరేగింపు) అత్యంత అంగరంగ వైభవంగా జరిగింది. జై భవానీ యూత్ సభ్యులు ముందుండి, అమ్మవారి పల్లకీని అత్యంత అట్టహాసంగా, భక్తుల జయజయధ్వానాల నడుమ ఊరేగింపుగా నడిపించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి ధన్యులయ్యారు. ఈ గ్రామోత్సవ వేడుకను జై భవానీ యూత్, ఆలయ అభివృద్ధి శాశ్వత కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు బెజ్జంకి వీరస్వామి, ఉపాధ్యక్షుడు బొంగారి సుదర్శన్, ప్రధాన కార్యదర్శి నందిగి సారంగపాణి, కోశాధికారి చింతల రవి, కార్యదర్శి గొడుగు చందర్, అలాగే కార్యవర్గ సభ్యులు టీవీ శ్రీనివాస్, కందుకూరి చంద్రమౌళి, తిప్పన సతీష్ కుమార్, మేర్గు సాంబమూర్తి, పాక సాలయ్య, కమ్మరికుంట రాజు తదితరులు పాల్గొని ఏర్పాట్లను సమర్థవంతంగా పర్యవేక్షించి, ఉత్సవం దిగ్విజయంగా సాగేలా కృషి చేశారు.

## బిచ్కుంద మున్సిపాలిటీలో నూతన బార్ కేటాయింపునకు లక్కీడ్రా

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో పారదర్శకంగా లక్కీ డ్రా ప్రక్రియ**




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లాలోని బిచ్కుంద మున్సిపాలిటీలో నూతన బార్ కేటాయింపునకు సంబంధించి శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. నూతన బార్ కేటాయింపునకు మొత్తం 90 దరఖాస్తులు అందినట్లు జిల్లా ఆబ్కారీ అధికారి బి. ముకుంద రెడ్డి తెలిపారు. లక్కీ డ్రా ద్వారా ఎల్లారెడ్డికి చెందిన అతినారపు భైరవ స్వామి విజేతగా నిలిచినట్లు పేర్కొన్నారు. లక్కీ డ్రాలో టోకెన్ నంబర్ 1కు బార్ కేటాయింపు లభించినట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా ఆబ్కారీ అధికారి తెలిపారు.

## ఈ దేశ ఆరోగ్యానికి వెన్నుముక ఎన్.హెచ్.ఎం ఉద్యోగులు

**టాస్క్ జిల్లా కన్వీనర్,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యులు డాక్టర్ బాలు**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లా నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక దీక్షకు సంఘీభావాన్ని టాస్క్ జిల్లా కన్వీనర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యులు డాక్టర్ బాలు తెలిపి వారి న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో డాక్టర్ బాలు మాట్లాడుతూ ఈ దేశ ఆరోగ్యానికి వెన్నుముక ఎన్ హెచ్ ఎమ్ ఉద్యోగులు అని వారికి శాశ్వత ఉద్యోగులతో సమానంగా అన్ని సదుపాయాలను కల్పించాల్సిన అవసరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని అన్నారు. పేదలకు అన్నివేళలా అండగా ఉంటూ ప్రభుత్వ వైద్యశాలల పట్ల నమ్మకం ప్రజల్లో కలిగే విధంగా నిర్విరామంగా కృషి చేస్తున్న వీరి సేవలకు తగిన వేతనాలను సదుపాయాలను కల్పించాలని అన్నారు. ఈ దేశ ఆరోగ్య అభివృద్ధికి కారణమైన ఈ ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సరికాదని,పోరాట బాటతోనే సమస్యల పరిష్కారం ఉంటుందనే విషయాన్ని ఉద్యోగులు గుర్తుంచుకోవాలని అన్నారు.

## బాన్సువాడ పట్టణంలో స్వీట్ షాపులు, బేకరీలపై ప్రత్యేక తనిఖీలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: భారతీయ స్వీట్లు మరియు బేకరీ ఉత్పత్తులపై ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా, శుక్రవారం రోజున ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జి.విక్రమ్ బాన్సువాడ పట్టణంలోని పలు స్వీట్ షాపులు మరియు బేకరీలలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా పలు ఆహార వ్యాపార సంస్థలు ఎఫ్ఎస్ఎస్ఎఐ రిజిస్ట్రేషన్ / లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించడం జరిగింది. అలాగే పలు పరిశుభ్రత లోపాలు కూడా గుర్తించబడ్డాయి. తనిఖీలలో అనుమానాస్పదంగా ఉన్న ఆహార నమూనాలను అక్కడికక్కడే సేకరించి విశ్లేషణ నిమిత్తం ల్యాబొరేటరీకి పంపడం జరిగింది. పరిశుభ్రత పాటించని మరియు ఎఫ్ఎస్ఎస్ఎఐ లైసెన్స్ / రిజిస్ట్రేషన్ లేని ఆహార వ్యాపార నిర్వాహకులకు నోటీసులు జారీ చేయడం జరిగింది. ప్రజలు పరిశుభ్రత పాటించే దుకాణాల నుండి మాత్రమే ఆహార పదార్థాలు కొనుగోలు చేయాలని, అలాగే కొనుగోలు చేసే ముందు లేబుల్స్ ను సరిగ్గా చదివి తెలుసుకోవాలని సూచించడమైనది.

# శ్రీ సరస్వతి దేవి అలంకారంలో అమ్మ వారిని పూజించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
జిల్లా కేంద్రంలోని వైద్య నాత్ కాలనీలో శ్రీ సింహాసనేశ్వరి దుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గ మాత అమ్మ వారిని ఆరవ రోజైన శుక్రవారం శ్రీ సరస్వతి మాతా అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేసి దూప, దీప, నైవేధ్యాలు సమర్పిం చారు.అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మ వారిని కాలనీవాసులందరూ కలిసి పూజించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింహాసనేశ్వరి దుర్గా మాత ఉత్సవ సమితి సభ్యులు, సుధీర్ రెడ్డి, కృష్ణ రెడ్డి ,విష్ణు, లక్ష్మణ్, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన ముదిరాజ్ కులస్తులు.



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : తెలంగాణ ముదిరాజ్ మహాసభ సంఘం మందమర్రి పట్టణ ప్రధాన కార్యదర్శిగా సామాజిక సేవకుడు ఆర్.ఎం.పి వైద్యు లు కట్ల శ్రీనివాస్ నియా మకం కావడంతో ముదిరాజ్ కులస్తులు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంచి పేరు పొందిన కట్ల శ్రీనివాస్ సేవలు ముదిరాజ్ సంఘానికి ఎంతో అవసరం ఉందని మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గరిగంటి కొమరయ్య పేర్కొంటూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు గరిగంటి కొమరయ్య, పట్టణ అధ్యక్షుడు నెల్లి రాజలింగు ఇతర కుల సంఘం ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. తన పై నమ్మకంతో అప్పగించిన సంఘం బాధ్యతలు బాధ్యతతో నిర్వహిస్తామని అందరికి అండగా ఉంటానని శ్రీనివాస్ అన్నారు.

## గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత సమావేశం

**వరంగల్ జిల్లా మండల, టౌన్, డివిజన్ అధ్యక్షుల సమావేశంలో పాల్గొన్న.**

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. హైదరాబాద్ నాంపల్లిలోని గాంధీభవన్‌లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కో–ఇన్‌చార్జి శ్రీ సచిన్ సవత్ , తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ జిల్లా మండల, టౌన్, డివిజన్ అధ్యక్షుల సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ పాల్గొన్నారు.
ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత బలోపేతం, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, మండలాలు, టౌన్‌లు, డివిజన్ల వారీగా పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం, నాయకులు మరియు కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం వంటి అంశాలపై చర్చించారు.
పార్టీ అధిష్ఠానం ఆదేశాలు, రాష్ట్ర నాయకత్వం సూచనల మేరకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమావేశంలో దిశానిర్దేశం చేశారు. వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని నాయకులు సంకల్పించారు.
ఈ సమావేశంలో మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, పోశాల వెంకన్న, ఇస్లావత్ సావిత్రి, టౌన్ అధ్యక్షుడు ఈగ దామోదర్, డివిజన్ అధ్యక్షులు జన్ను అరుణకర్, మాడుగుల రాజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు కమలుద్దీన్, యువజన నాయకుడు పత్రి భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాలు రాస్తే థర్డ్ డిగ్రీ ప్రయోగించడం సిగ్గుచేటు..?

**ఎస్సైని వారి అనుచరులు తక్షణమే సస్పెండ్ చేయాలి**

**బిజెపి ఎస్సీ సెల్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ డిమాండ్**



కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త అక్టోబర్ 16: కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లిఏక్ దమ్ న్యూస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో సంపత్, ఎడిటర్ కొత్తూరు శేఖర్‌లను బిజెపి ఎస్సీ సెల్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ పలువురితో కలిసి పరామర్శించారు వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి న్యాయం జరగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బత్తుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్ఐ చుక్కల శ్రీకాంత్‌తో పాటు నలుగురు కానిస్టేబుళ్లు జర్నలిస్టులను కరీంనగర్ నుండి కిడ్నాప్ చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించి, తీవ్రంగా కొట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, జరిగిన పరిణామాలపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడి జరిగిందనే ఆరోపణలను తీవ్రంగా పరిగణించి, బాధితుల వాంగ్మూలాలు, వైద్య నివేదికలు, అందుబాటులో ఉన్న ఇతర ఆధారాలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఉన్నంత అధికారులను కోరారు. నిష్పక్షపాత విచారణ జరపాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులను నిర్బంధించడం, దాడి చేయడం, జరిపించాలి. వైద్య పరీక్షలు, ఆధారంగా వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు చేయాలి ఎస్ఐ తో పాటు నలుగురు కానిస్టేబుల్ లను తక్షణమే విధులు నుండి సస్పెండ్ చేయాలి బాధితులకు న్యాయం చేయాలని బీజేపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు ఎడ్ల సురేష్ లింగంపల్లి కళ్యాణ్ చందు రాజశేఖర్ పాల్గొన్నారు

# జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడంపై విచారణ జరపాలి

**– గంభీరావుపేట ఎస్ఐ, సంబంధిత పోలీసులపై చర్యలు తీసుకోవాల–**

**– టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్**

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త
పత్రికలో వార్తా కథనాలు ప్రచురించిన జర్నలిస్టులను అదుపులోకి తీసుకుని థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కరుణాకర్‌రావు డిమాండ్ చేశారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్టులు సంపత్, ఎడిటర్ శేఖర్‌లను శుక్రవారం పరామర్శించి, ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ.. గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ వ్యవహారశైలిపై వరుస కథనాలు ప్రచురించినందుకు జర్నలిస్టులపై ప్రతీకార చర్యలకు పాల్పడడం దుర్మార్గమన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపై దాడులకు పాల్పడటం, పోలీసుల అదుపులో చిత్రహింసలకు గురిచేశారనే ఆరోపణలు రావడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ఈ ఘటనపై సిరిసిల్ల జిల్లా పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరారు.

**స్వతంత్ర విచారణకు డిమాండ్...**

పోలీసుల అదుపులో ఉన్న సమయంలో మొబైల్ ఫోన్లు తీసుకోవడంతో కుటుంబ సభ్యులకు సమాచారం ఆలస్యంగా అందిందని బాధితులు పేర్కొన్నారన్నారు. ఈ ఘటనకు సంబంధించి ఎక్కడెక్కడ దాడులు జరిగాయి? ఎవరు బాధ్యులు? ఎవరి ఆదేశాలతో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి? అనే అంశాలపై స్వతంత్రంగా విచారణ జరపాలని బాపురావు, గాదె కరుణాకర్‌రావు డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించాల్సిన వ్యవస్థలో ఇలాంటి ఆరోపణలకు తావుండకూడదని, గంభీరావుపేట ఎస్ఐతో పాటు బాధ్యులైన పోలీసులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత జర్నలిస్టులకు న్యాయం జరిగేలా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల జర్నలిస్టులకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు నరేష్, శంకర్, సురేష్ తదితరులు ఉన్నారు



# పేదలకు మెరుగైన సేవలు అందించడంలో రెడ్‌క్రాస్ సొసైటీ ముందుండాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడి హోదాలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ... ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మానవతా సేవలకు ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. సమాజంలోని పేదలు మరియు ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని నూతన కార్యవర్గ సభ్యులకు సూచించారు. రక్తం అవసరమైన వారికి సకాలంలో అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని పిలుపునిచ్చారు.
జిల్లాలో ప్రత్యేక రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రం ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం తరఫున వీలైనంత త్వరగా స్థలం కేటాయిస్తామని కలెక్టర్ ప్రకటించారు. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే అత్యవసర సమయాల్లో రోగులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.కలెక్టర్ పిలుపునకు స్పందించిన జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ నూతన చైర్మన్ ఎం. సంజీవరెడ్డి రక్తనిధి కేంద్రం నిర్మాణ పనుల నిమిత్తం రూ. 5 లక్షల విరాళాన్ని ప్రకటించారు.








**నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం:**

రెడ్‌క్రాస్ జిల్లా కార్యవర్గంలో చైర్మన్‌గా ఎం. సంజీవరెడ్డి, వైస్ చైర్మన్‌గా గోనేకర్ దస్థిరాం, కోశాధికారిగా గడ్డం రమేష్ రెడ్డి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యునిగా ముసుకు జైపాల్ రెడ్డి ప్రమాణం చేశారు. వీటితో పాటు కార్యవర్గ సభ్యులుగా దత్తాద్రి, గోవర్ధన్, శ్రీధర్, కృష్ణ, కుసుమ శ్రీకాంత్, సదాశివరెడ్డి, నాగరాజుగౌడ్, వెంకట్ రెడ్డి, బాలచంద్రం, కిరణ్, మరవెని రాజన్నలు ప్రమాణ స్వీకారం చేయగా... మొత్తంగా 15 మంది సభ్యులతో కూడిన నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించింది.
ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వై.ఎన్. గిరి, జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ డాక్టర్ శశికుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటి, జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, జిల్లా నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.
అనంతరం నూతన కార్యవర్గ సభ్యులకు అధికారిక ధ్రువీకరణ పత్రాలు అందజేసి, శాలువాలు మరియు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

# నవంబర్ 6 న జరిగే నరకాసురవ ఉత్సవాలకు

మాజీ మంత్రి తూర్పు శాసనసభ్యురాలు కొండా సురేఖకు వినతిపత్రం.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించడానికి దీపావళి పండుగ సందర్భంగా నవంబర్ ఆరో తారీఖున జరుగు నరకాసుర వద ఉత్సవములు అతి వైభవంగా జరుపుటకు అన్ని విభాగాల అధికారులతో రివ్యూ మీటింగ్ 22వ తారీఖున ఏర్పాటు చేయిస్తానని మాజీ మంత్రి వరంగల్ తూర్పు నియోజకవర్గం శాసన సభ్యురాలు కొండా సురేఖ మురళీధర్ రావు అన్నారు. శుక్రవారం రోజున నరకాసుర వద ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి ఆధ్వర్యంలో శాసనసభ్యులు కొండ సురేఖ కి శాలువా కప్పి బొకే ఇచ్చి వినతిపత్రం ఇచ్చినారు ఎమ్మెల్యే కొండా సురేఖ నరకాసుర వధ ఉత్సాహకమేటి తో సమావేశమై ఉత్సవాలు జరుగు విధానాన్ని తెలుసుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాలా సదుపాయాలు జి డబ్ల్యూ ఎం సి ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేయిస్తానని' శాంతి భద్రతల పరిరక్షణ కొరకు కమిషనర్ ఆఫ్ పోలీస్ తో చర్చించి తగు బందోబస్తు ఏర్పాట్లు చేయిస్తానని ఆమె తెలిపినారు వినతి పత్రం ఇచ్చిన వారిలో నరకాసుర వధ ఉత్సవ కమిటీ ప్రతినిధులు కనుకుంట్ల రవి, మరుపల్ల గౌతం, ఆవు నూరి రామ్మూర్తి, దూడే బాల, కొమురెల్లి వనం కుమార్, ఆవు నూరి రామన్న ,కోరె సాంబమూర్తి ,కాటం సతీష్, ద్రౌపది సురేష్, మాటేటి శ్యామ్, ఆవు నూరి ఐలేశం, మంద పవన్, పోలం రంజిత్, కుండే సదానందం గౌడ, కోటేశ్వర్ ,బలబద్ర శివకృష్ణ లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదుర్గాదేవి ఉత్సవాలు

### వేలాది మందికి అన్నదానం

### కుంకుమ పూజలో పాల్గొన్న మహిళా భక్తులు



ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 16: స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ లో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా కనకదుర్గాదేవి అమ్మవారికి శుక్రవారం కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. గత ఐదు రోజులుగా కనకదుర్గాదేవి ఉత్సవ కమిటీ నిర్వాహకులు కేసర జైపాల్ రెడ్డి నేతృత్వంలో ఇక్కడ అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నారు. గురువారం వేలాదిమందికి అన్నదానాలు చేశారు. శుక్రవారం గణపతి లక్ష్మీ పూజలు, హోమం నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు కొండ్రేటి గోపి, తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 51వ డివిజన్ వావిలాలపల్లి ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిఊగిలే సుధాకర్ పటేల్



కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త
నేడు కరీంనగర్ లోని 51వ డివిజన్ వావిలాలపల్లి లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఊగిలే సుధాకర్ పటేల్ మాట్లాడుతూ. డివిజన్ ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ. ఆ గౌరమ్మ తల్లి ఆశీస్సులు దీవెనలు డివిజన్ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆడబిడ్డలు అందరూ ఆరోగ్యంగా ఉండాలని .సుఖ సంతోషాలతో జీవించాలని గౌరమ్మ తల్లిని వేడుకున్న సుధాకర్ పటేల్. సద్దుల బతుకమ్మను ప్రశాంతంగా సంతోషంగా జరుపుకోవాలని డివిజన్ ప్రజలను కోరినారు.

# పచ్చని సంసారంలో కులం చిచ్చు కలకలం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కొడుకులు కావాలి భార్య వద్దు అంటున్న గాజ్యా నాయక్ తండ గ్రామానికి చెందిన కోడినియాల కుమార్. గత ఏడు సంవత్సరాల క్రితం ప్రేమించుకోని పెళ్లి చేసుకొని ఇద్దరు కొడుకులు పుట్టిన తర్వాత తల్లి లక్ష్మి మాట విని భర్త కుమార్ భార్య వందనను వద్దంటున్న సంఘటన కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం గజ్జ నాయక్ తండ గ్రామంలో చోటుచేసుకుంది. హనుమలంక గ్రామం తిరుగుడు మండలం కృష్ణా జిల్లాకు చెందిన కొడియాల వందన మాట్లాడుతూ 2020 సంవత్సరంలో కరోనా సమయంలో మెదక్లో



ప్రేమించి శివాలయంలో పెళ్లి చేసుకోవడం జరిగిందని, ఆ తర్వాత కామారెడ్డికి తీసుకువచ్చి సజావుగా కాపురం చేసుకోవడం జరిగిందని, నాకు ఇద్దరు కుమారులు రూతిక్ చారి ఐదు సంవత్సరాల కుమారుడు, శివకుమార్ నాలుగు సంవత్సరాల కుమారుడు ఉన్నాడని,మా అత్త లక్ష్మికి క్యాన్సర్ ఆపరేషన్ అయితే పని మనిషిగా సేవలు చేయడం జరిగిందని, మంచిగా అయిన



తర్వాత నువ్వు ఎస్సీ కులానికి చెందిన వ్యక్తివి నా ఇంట్లో ఉండద్దని భర్త అత్త అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయం పైన మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని , మాచారెడ్డి ఎస్సై ముందే నీవు నాకు అవసరం లేవు ఎక్కడికైనా వెళ్ళిపో అని చెప్పి వెళ్ళిపోయాడని తెలిపారు. జిల్లా ఎస్పీ నాకు చేయాలని వేడుకుంటున్నాను అన్నారు.

# విద్యానగర్ దుర్గా సేన వద్ద ఘనంగా కుంకుమ పూజలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో దుర్గాదేవి నవరాత్రుల్లో భాగంగా గురువారం రోజున లక్ష్మీ గణపతి, మృత్యుంజయ హోమం జరుపుకుని అన్నప్రసాద వితరణ జరుపుకుని, శుక్రవారము మహిళామణులచే కుంకుమ పూజలు ఘనముగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితుడు పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ ప్రతిరోజు భవాని మాత వద్ద ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలతో పాటు మాలాదారులు, కంకణదారులతో గణపతి పూజ, ప్రత్యేకార్చనలు, నవగ్రహ పూజ, పంచామృత అభిషేకాలు తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దుర్గా సేన కమిటీ అధ్యక్షులు పాత అంజయ్య మాట్లాడుతూ ఈ నవరాత్రులు గత సంవత్సరం ప్రారంభించి ఈ రెండవ వార్షికోత్సవం జరుపుకోవడం అత్యంత సంతోషకరంగా ఉందని అందరూ భవానీ మాలధారులు , కమిటీ సభ్యులు కలసి కట్టుగా ఉంటూ అత్యంత వైభవోపేతంగా



నవరాత్రులను జరుపుకోవడం శుభసూచకంగా భావిస్తూ ఒక్కో రోజున ఒక్కో అవతారంలో అమ్మవారిని కొలుస్తున్నామని శుక్రవారం రోజున సరస్వతి రూపంలో అలంకరించామని సాయం కాల పూజలో 5 సం. లోపు చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించడం జరిగినదని తెలుపుతూ, అందరూ అభివృద్ధి చెందాలని, సకల శుభాలు కలగాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశిస్తున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు, మాలా ధారులు, కంకణదారులు, కండువా దారుల తో పాటు కాలనీవాసులు, మహిళా మణులు, భక్తులు



అధిక సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంతో ద్విగుణీకృతులై దుర్గామాత కృపకు పాత్రలయ్యారు.

# ఐడీఓసీలో ఘనంగా ఉద్యోగుల బతుకమ్మ సంబరాలు..

కరీంనగర్ ప్రతినిది నీలాగిరి వార్త
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ వేడుకలు -- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగనుపురస్కరించుకొని ఉద్యోగుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ ఆధ్వర్యంలో, ఎంప్లాయిస్ జేఏసీ భాగస్వామ్య సంఘాల నాయకులు, ఉద్యోగుల సహకారంతో ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా గారు ముఖ్య అతిథిగా విచ్చేసి వేడుకల్లో పాల్గొన్నారు. సన్నాయి, డోలు వాయిద్యాల నడుమ, తెలంగాణ జానపద గీతాల సందడితో ఐడీఓసీ ప్రాంగణమంతా పండుగ శోభను సంతరించుకుంది. బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాకుండా మహిళల ఐక్యతకు, తెలంగాణ ఆత్మగౌరవానికి, ప్రకృతి పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఇలాంటి సాంస్కృతిక వేడుకలు ఉద్యోగుల మధ్య ఐక్యతను, ఆత్మీయతను మరింత పెంపొందిస్తాయని తెలిపారు. ఈ వేడుకలను విజయవంతం చేయడం లో భాగస్వాములైన మహిళా ఉద్యోగినులకు, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా గారికి, జిల్లా అధికారులకు, ఉద్యోగ సంఘాల నాయకులకు, .
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్న ప్రతి మహిళకు, ఉద్యోగ కుటుంబ సభ్యులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ఆడపడుచుల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి కన్వీనర్ మడిపేల్లి కాళి చరణ్ అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి ఆర్డీఓ షర్మిల మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ టీఎన్జీవోల సంఘం కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి అరవింద్ రెడ్డి రెవెన్యూ



సర్వీస్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ నేరెళ్ల కిషన్ మహిళా నాయకులు శారద సునీత సరిత సుర్యా శైలజ టీఎన్జీవోల సంఘం రాష్ట్ర నాయకులు రాగి శ్రీనివాస్ సర్ధార్ హర్మీంధర్ సింగ్ ప్రభాకర రెడ్డి నాయకులు రమేష్ గౌడ్ ప్రసాద్ రెడ్డి పట్టణ అధ్యక్షులు రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు మామిడి రమేష్ పోలు కిషన్ అజ్గర్ అలి శంకర్ పెన్షనర్ల సంఘం నాయకులు పెండ్యాల కేశవరెడ్డి ఉద్యోగ సంఘాల నాయకులు, జేఏసీ ప్రతినిధులు, టీఎన్జీవోల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగిలో ఆరుతడి పంటలే మేలు

## ముదిగొండ మండల వ్యవసాయ అధికారి వి. నాగేశ్వరరావు

ముదిగొండ, నీలగిరి వార్త, అక్టోబర్16.
ప్రస్తుతం 'ఎల్ నినో' ప్రభావంతో వర్షాలు సరిగా పడటం లేదని, కాబట్టి రాబోయే యాసంగి సీజన్లో రైతులు వరి, మొక్కజొన్న లాంటి ఎక్కువ నీళ్లు అవసరమయ్యే పంటలు వేయవద్దని ముదిగొండ మండల వ్యవసాయ అధికారి (ఏవో) వి. నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. వర్షాలు లేకపోవడం వల్ల భూగర్భ జలాలు తగ్గి, విద్యుత్ సరఫరాలో కూడా ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందన్నారు. కాబట్టి బోరు బావులు ఉన్న రైతులు కూడా ఆరుతడి పంటలు, పెసర, కుసుమ లాంటి అపరాలు మాత్రమే సాగు చేయాలని సూచించారు.రైతులకు ఈ విషయాలపై పూర్తి అవగాహన కల్పించేందుకు శుక్రవారం మండలంలోని ఎడవల్లి, మేడేపల్లి, న్యూ లక్ష్మీపురం, ముత్తారం, ఖానాపురం గ్రామాలలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏవో నాగేశ్వరరావు మాట్లాడుతూ... ప్రస్తుతం వర్షాలు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని కోరారు. ప్రస్తుతం మన మండలంలో పెసర, కుసుమ విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి ఉన్న రైతులు వెంటనే విత్తనాలను తీసుకెళ్లాలని సూచించారు.ఈ



అవగాహన కార్యక్రమాల్లో మండల వ్యవసాయ అధికారి వి. నాగేశ్వరరావుతో పాటు ఏఈఓలు , సంబంధిత గ్రామాల సర్పంచులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## వరల్డ్ ఫుడ్ సేఫ్టీ డే సందర్భంగా వినియోగదారుల చైతన్య సదస్సు




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
వరలంగల్ పోచమ్మ మైదాన్‌లోని రత్న హోటల్‌లో వరల్డ్ ఫుడ్ సేఫ్టీ డే పురస్కరించుకుని వినియోగదారుల చైతన్య సదస్సు నిర్వహించారు. ఆహార భద్రత, నాణ్యమైన ఆహారం వినియోగం, కల్తీ ఆహార పదార్థాల పట్ల అప్రమత్తత వంటి అంశాలపై వినియోగదారులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా వైద్యాధికారి రాజిరెడ్డి, ఖిలా వరంగల్ తహసీల్దార్ మొహమ్మద్ ఇక్బాల్ పాల్గొన్నారు. వీరితో పాటు ఫుడ్ సేఫ్టీ అధికారులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

## బెస్తం చెరువు వద్ద సద్దుల బతుకమ్మ పనులను వేగవంతం చేయాలి.

**42వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ .**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని రంగషాయిపేట బెస్తంచెరువు వద్ద తగిన ఏర్పాట్లు చేయిస్తున్నామని 42వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. గురువారం రోజున సద్దుల బతుకమ్మ పండుగ జరిగే బెస్తం చెరువు ప్రాంతాన్ని గుండు చందన పూర్ణచందర్ సందర్శించి చేస్తున్న పనులను పరిశీలించినారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ బతుకమ్మలతో వచ్చే మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండడానికి బెస్తశీ చెరువు మైదాన ప్రాంతంతోపాటు ఉరుసు బైపాస్ రోడ్డు వరకు వెళ్లే మెటల్ రోడ్డు మీద, ఖమ్మం రోడ్డు నాయుడు పంపు వెళ్లే మెటల్ రోడ్డు మీద డస్ట్ చల్లించడంతోపాటు పూర్తిస్థాయిలో లైటింగ్, సౌండ్ సిస్టం లను ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు. చేస్తున్న పనులను సంబంధిత అధికారులు పర్యవేక్షించడంతోపాటు వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని గుండు చందన పూర్ణచందర్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహారాములు, శానిటరీ ఇన్స్పెక్టర్ భీమయ్య, శానిటరీ జవాన్లు అశోక్, ప్రణీత్, ప్రశాంత్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

**మడికొండలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న.**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
మడికొండ లోని సత్యసాయి కన్వెన్షన్'లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి అధ్యక్షులు నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి పార్టీ ప్రతినిధులతో రాబోయే వరంగల్-నల్గొండ-ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం ఎన్నికలపై జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర మంత్రి సీతక్క , రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి 7 ఐ సిసి రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచి కుటుంబ నేపథ్యం కలిగిన, సమర్థుడైన అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో అధిష్టానం నిలిపిందని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ, ప్రతి పట్టభద్ర ఓటరును కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచేసి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీ రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు.

## కరీమాబాద్ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో.

**దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో ఆరవ రోజు.**

**చండీ హోమం భవాని అవతారంగా అలంకరణ.**





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం బొమ్మల గుడిలో ఈరోజు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు 6 వ రోజున అమ్మవారికి భవాని అవతారంలో అమ్మవారికి అష్టోత్తర అర్చన పూజ అనంతరం మహా చండీయాగం నిర్వహించి వచ్చిన భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయప్రధాన అర్చకులు కాపర్తి శంకర్ శర్మ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రులు ప్రత్యేకమైన రోజులు ఈరోజుల్లో అమ్మవారు రోజుకు అవతార రూపంలో దర్శనమిస్తూ భక్తుల కోరికలు నెరవేరుస్తాయని భక్తుల గట్టి నమ్మకం ఈ చండీయాగం చేయడం ప్రజలు సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యంగా పాడి పంటలు పండుతాయని ఒక గట్టి నమ్మకం.. అనంతరం భక్తులకు మహా అన్నదాన వితరణ కార్యక్రమం సుమారు రెండువేల మందికి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు కాపర్తి శంకర్ శర్మ శివశర్మ భద్రకాళి పూజారి నీరజ్ శర్మ లతోపాటు చండీయాగం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వగిలిశెట్టి అనిల్ కుమార్ రజిత దంపతులు కోల శ్రీధర్ విజయలక్ష్మి దంపతులు. కోల మధు రమ దంపతులు. వల్ల కట్ల సతీష్ ధనలక్ష్మి దంపతులు కొండూరు శివప్రసాద్ దంపతులు కొమ్మినీ రాజేందర్ ఆలయ ధర్మకర్త ఆకుల నరేష్ కొమ్మని సురేష్ కంఠం రాజేష్ గట్టు రమణ సుంకరి సంజు పూజారి అజయ్ మోడం రాజశేఖర్ వంగరి సురేష్ కస్తూరి వంశీ వారితో పాటు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గోగికారి నాగరాణి బొమ్మల శ్వేత పండింటి నాగమణి వంచనగిరి లావణ్య కోల అభి గోగికారి శ్రీకాంత్ ఈవో కృష్ణ గారు ఆలయ క్లాక్ సరిత పుప్పాల సంజీవ్ విజయ తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గురువే సన్మానించిన వేళ

**పరమానంద భరితుడైన శిష్యుడు**

**ఉద్వేగ భరితంగా గురువుకు పాదాభివందనాలు**

**ఎస్ఆర్అండ్ బిజిఎన్ఆర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో గురు శిష్యులు**

**నేనెంతో అదృష్టవంతుడిని సన్మాన గ్రహీత: కట్టెకోల**






ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, అక్టోబర్ 16: స్థానిక ఎస్ఆర్అండ్ బిజిఎన్ ఆర్ డిగ్రీ కళాశాలలో ఆ కళాశాల పూర్వ విద్యార్థులు శుక్రవారం 2వ పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 70 ఏళ్ల క్రితం స్థాపించిన ఈ కళాశాల నుండి ప్రతి ఏటా వేలాదిమంది విద్యార్థులు డిగ్రీ పట్టాలు పుచ్చుకొని దేశంలోని ఇతర ప్రాంతాలతో పాటు ఇతర దేశాలలో ఉద్యోగాలు పొంది తమ జీవనోపాధి కొనసాగిస్తున్నారు. మరి కొంతమంది విద్యార్థులు రాజకీయ రంగంలోనూ విప్లవోద్యమాలలో భాగస్వామ్యం అవుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు నల్లమోతు తిరుమలరావు అధ్యక్షతన నిర్వహించిన పూర్వ విద్యార్థుల ద్వితీయ మహా సమ్మేళనంలో అనేక రంగాలలో ప్రతిభ కనపరిచిన పూర్వ విద్యార్థులను ఆ సంఘం సన్మానించింది. జర్నలిస్ట్ వృత్తిలో అత్యంత ప్రతిభ కనబరిచిన సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ కవి కట్టెకోల చిన నరసయ్యను సమ్మేళనం సభలో కార్యవర్గం సత్కరించింది. ఈ కార్యక్రమానికి హాజరైన నరసయ్య గురువు శేషయ్య సారు నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1970 సంవత్సరంలో ఉపాధ్యాయుడిగా పని చేశారు. అప్పట్లో కట్టెకోల చిన నరసయ్య ఆ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నారు. శేషయ్య సార్ కు నరసయ్య ప్రియ శిష్యుడు. అయితే శేషయ్య సారు నరసయ్య ఇరువురు ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాలలో చదివిన విద్యార్థులు. ఈ సమ్మేళన కార్యక్రమానికి హాజరైన శేషయ్య సార్ స్వయంగా నరసయ్యకు శాలువా కప్పి మెమెంటో అందజేసి సత్కరించటంతో నరసయ్య ఆనందంతో ఉద్వేగ భరితుడై సారుకు పాదాభివందనం చేశారు. గురు శిష్యులు ఒకే కళాశాలలో చదివిన వారై ఒకే వేదికపై కలుసుకోవడం పైగా గురువు శిష్యుడికి సన్మానం చేయడంతో పలువురు వారిని అభినందించారు.

నేనెంతో అదృష్టవంతుడిని

స్వయంగా తన గురువే తనకు సన్మానం చేయడంతో ఆ శిష్యుడు ఆనందం అంతా ఇంత కాదు. ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాలలో ఆ కళాశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంలో కట్టెకోల చిన నరసయ్యను తన చిన్ననాటి గురువైన శేషయ్య సారు వేదికపై వచ్చి సన్మానించడంతో నరసయ్య ఆనందంలో మునిగిపోయాడు. స్వయంగా తన గురువే తనకు సన్మానం చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని నేనెంతో భాగ్యవంతుడనని ఈ సందర్భంగా సన్మాన గ్రహీత విలేకరులకు తెలిపారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారి శరన్న వరాత్రుల మహోత్సవంలో భాగంగా

**ఆరవ రోజు భవాని మాత అలంకరణ, గందోత్సవం, సాల భంజిక సేవ,**





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో దేవీశరన్నవరాత్రులు అరవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని భవాని మాతగా అలంకరించడానికి అంగీకార ప్రార్థన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని భవానీ మాత గా అలంకరించి పూజానాధలు నిర్వహించారు. ఎక్కడైతే భోగముందో అక్కడ మోక్షముండదు. ఎక్కడైతే మోక్షముంటుందో అక్కడ భోగముండదు. కానీ అమ్మవారి భక్తులకు భోగ మోక్షాలు రెండు కలుగుతాయని శాస్త్రం చెబుతున్నందున అమ్మవారిని భవానిగా అలంకరించడం జరిగినది. ఎందుకంటే అమ్మవారు శంకరుడికి భవాని రూపంలో సమస్త భోగాలనిస్తుందని శాస్త్రం చెబుతోంది. భవాని మాతగా అలంకరించిన అమ్మవారిని దర్శించుకోవడం వలన నమస్త భోగాలు కలుగుతాయి. ఈ రోజు అమ్మవారికి కాత్యాయని క్రమంలోను మరియు బోధాయనమహర్షిప్రోక్త నవరాత్రి కల్పాన్ని అనుసరించి ధూమ్రమహా క్రమంలోను పూజారాధనలు జరిపారు. అట్లాగే ఈ రోజు అమ్మవారికి గంధోత్సవంలి నిర్వహించారు. "గంధవతీ పృథివీ" అని పృథ్వీ తత్వం గంధానికి ఈ గంధోత్సవాన్ని అమ్మవారికి మనం జరుపడం వలన అమ్మవారి భక్తులకు భూములు, వ్యవసాయక భూములు, గృహాలు, సమస్తమైనభూ సంబంధమైన ఆస్తిపాస్తులు నమకూరుతాయి. భూసంబంధిత చికాకులు తొలిగిపోతాయి. సాయంకాలం సాలభంజిక సేవ నిర్వహించారు. అమ్మవారు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి 18 మెట్లపై ఒక్కొక్క శక్తి అమ్మవారిని ప్రశ్నిస్తుంటే వాటికి అమ్మవారు నమాధానం చెప్తూ ఒకొక్క మెట్టు అధిరోహిస్తూ నమస్తే బ్రహ్మాండాన్ని అధిరోహిం చింది. ఆ బ్రహ్మాండాన్ని అధిరోహించిన ఆ జగన్మాతను దర్శించడం వల్ల సకలైశ్వర్య సంపత్తి, నకల రోగ నివృత్తి రాజద్వారమునందు. రాజ కార్యములందు విజయప్రాప్తి కలుగుతుందని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు శుక్రవారం కూడా కావడంతో ఉదయం నుండి భక్తులు అమ్మవారి దర్శనమునకు పోటెత్తారు. శుక్రవారం కార్యక్రమాలకు ఉభయదాతలుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎం.ఎల్.ఏ దాస్యం వినయభాస్కర్ -రేవతి దంపతులు, కసిరెడ్డి సోమిరెడ్డి కళావతి దంపతులు, మహేశ్వర్ రెడ్డి-గీతా దంపతులు వేముల రోజ, దంతాల అనీష్యలు వ్యవహరించారు. శుక్రవారం అమ్మవారిని వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కె. వెంకన్న కుటుంబ సమేతంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఎన్.ఈ దుర్గాప్రసాద్ తదితరులు దర్శించుకున్నారు. పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి ప్రసాదములు అందజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాట్లు మరియు ప్రసాద వితరణలు దేవాలయ చైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం ధర్మకర్తలు కమటం వేణుగోపాల్ గాధే శ్రవణ్ కుమార్ రెడ్డి, రమేష్ చంద్ భంగ్, మాడిశెట్టి సతీష్, కారంగుల సురేష్ బాబు తదితరులు పర్యవేక్షించారు. రేపు ఉదయం దేవాలయంలో నూతనంగా తయారు చేయించినటువంటి రథమును వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నీలిమ దంపతులు దేవస్థానమునకు స్వాధీన పరుస్తారు. సాయంకాలం దేవాలయంలో రథోత్సవం యధా పూర్వం నిర్వహించబడుతుంది.

## నవాబుపేటలో 23 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..!!

**పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా – – ఎమ్మెల్యే కాలే యాదయ్య.**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిది నవాబ్ పేట్ మండలం

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద అర్హులైన 23 మంది లబ్ధిదారులకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం రూ.23,00,368 విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ఆడబిడ్డల వివాహం తల్లిదండ్రులకు ఆర్థిక భారంగా మారకూడదనే ఉద్దేశంతో ఈ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో. మండల అధ్యక్షులు. రావు గారి.వెంకట్ రెడ్డి,.పీఏసిఎస్ చేర్మెన్ రంగారెడ్డి,సర్పంచ్ లు జగన్ రెడ్డి,సంతోష్ రెడ్డి, శ్రీధర్ రావు, ఏఎంసి డైరెక్టర్స్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు, డిప్యూటీ తహసీల్దార్ నవీన్ కుమార్ రెడ్డి,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్లకే వణుకుతున్న టీడీపీ.. ప్రజాస్వామ్యంపై దాడులెందుకు చంద్రబాబు



ఎమ్మిగనూరు నీలిగిరి వార్త ( అక్టోబర్ 16)
స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నామినేషన్లు వేస్తుంటేనే టీడీపీకి ఎందుకింత భయం
పుంగనూరులో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అభ్యర్థులతో కలిసి నామినేషన్ కేంద్రానికి వెళ్తుంటే దాడులు జరిగాయనే ఆరోపణలు ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రత్యర్థులను రాజకీయంగా ఎదుర్కోలేక దాడులకు దిగుతున్నారనే ఆరోపణలు.. కూటమి ప్రభుత్వ వైఖరిపై తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి!

చంద్రబాబు అధికారం శాశ్వతం కాదు! ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణేత ప్రజలే. నామినేషన్లు వేసే హక్కును అడ్డుకోవడం, భయభ్రాంతులకు గురిచేయడం ఏ విధంగానూ సమర్థనీయం కాదు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.. దాడుల ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

ఎర్రకోట రాజీవ్ రెడ్డి
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ
ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి

## మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై ఆర్డీవో . ఆనందరావు సమీక్ష



కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరులో మున్సిపల్ ఎన్నికలను సజావుగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కె. ఆనందరావు శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో జోనల్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధుల నిర్వహణ, ఏర్పాట్లు, అధికారుల బాధ్యతలు, వివిధ శాఖల మధ్య సమన్వయం తదితర కీలక అంశాలపై చర్చించారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, ఎన్నికల సన్నద్ధతకు సంబంధించి అవసరమైన అన్ని చర్యలను ముందుగానే పూర్తి చేయాలని ఆర్డీవో సూచించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని ఆయన ఆదేశించారు.

## బీఎస్పీ తోనే బహుజనులకు భవిష్యత్తు : రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరాంకృష్ణ



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లాప్రతినిది
బీఎస్పీ తోనే బహుజనుల జీవితాలకు భవిష్యత్తు ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరాంకృష్ణ అన్నారు. బీఎస్పీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం అధ్యక్షతన శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి పార్టీని చేర్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. పూలే, అంబేద్కర్, కాన్షీరామ్ సిద్ధాంతాలను ప్రజలకు అందించడం ద్వారా బహుజన రాజ్యాధికార దిశగా ప్రజల్లో ఓటు చైతన్యం పెరుగుతుందని అన్నారు. ప్రస్తుతమున్న పాలకుల విధానాలతో విసిగి వేసారిన ప్రజలు రాష్ట్రంలో, దేశంలో ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారని వివరించారు. వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఎస్పీ పోటీలో ఉంటుందని, పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో విజయం సాధించే విధంగా పార్టీని నిర్మించాలని కార్యకర్తలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాలుగవ జోన్ ఇంచార్జ్ అంతటి నాగన్న, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ సయ్యద్ అమీర్, జిల్లా ఉపాధ్యక్షులు చెట్టుకింద ఇసువప్ప, ప్రధాన కార్యదర్శి చెన్నప్ప, కార్యదర్శి కృష్ణంరాజు, మహిళా విభాగం జిల్లా కన్వీనర్ సౌమ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్, వికారాబాద్, కొడంగల్ నియోజకవర్గాల ఇంచార్జీలు ఫిరంగి జనార్ధన్, ఊషనోళ్ల రమేష్ బాబు, కొడంగల్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కేశవులు, నాయకులు ఆడికె మల్లేష్, టిప్పర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్లు అందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి గారు





నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతి నిది
వికారాబాద్ లోని సాకేత్ నగర్ లో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ వికారాబాద్ శాసనసభ్యులు. గడ్డం ప్రసాద్ కుమార్.నివాసంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రంగారెడ్డి- మహబూబ్నగర్- హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ సందర్భంగా వికారాబాద్ నియోజకవర్గానికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు. మల్లు రవి ని ఇన్చార్జిగా నియమించడం జరిగింది ఈ సందర్భంగా వారు ఈరోజు వికారాబాద్ కు విచ్చేసి మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి అయినటువంటి సామా రామ్మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీలో కింది స్థాయి నుండి వచ్చిన కార్యకర్త అని ఉత్సాహవంతుడైన యువకుడిని కాంగ్రెస్ పార్టీ బరిలో నిలిపిందని జెన్ జీ నినాదంతో దేశంలో మార్పు వస్తుందని కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తూ విద్యావ్యవస్థలో కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహిస్తూ విద్యార్థుల దేశ భవిష్యత్తుకు ప్రతికలైన అయిన విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందనీ

విద్యార్థుల పక్షాన. రాహుల్ గాంధీ జెన్ జీ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటున్నారని రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం కాయం అని తెలిపారు

అదేవిధంగా ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డి సూచనతో ప్రత్యేక ప్రణాళికతో ఎన్నికల్లో ముందుకెళ్తున్నామని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్ సహాయ సహకారాలతో తప్పకుండా ఈ ఎమ్మెల్సీ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునే విధంగా తమ కార్యచరణ ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ వి.సత్యనారాయణ , మాజీ పిఎసియస్ చైర్మన్ యన్ .కిషన్ నాయక్ , మాజీ జడ్పీటీసీ మహిపాల్ రెడ్డి, ఏ.ఎం.సి. చైర్మన్ లు శ్రీనివాస్ ముదిరాజ్,మహేందర్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ మల్లేశం, నాయకులు అనంత్ రెడ్డి, రాంచంద్రరెడ్డి, నర్సింలు, బాదాం అశోక్,రాములు,రాఘవేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంచంద్రరెడ్డి, పురుషోత్తం రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ఆకలి పోరాటానికి ఆశల వెలుగు!

**– హిమాయత్‌నగర్ 60 గజాల బాధితులకు పొంగులేటి కొండంత భరోసా**

**– 100 రోజులకు పైగా ఎండనక.. వాననక.. పండుగలనూ పక్కనపెట్టి న్యాయం కోసం నిరాహార దీక్ష**

**– భీం భరత్ చొరవతో రెవెన్యూ మంత్రితో భేటీ.. హామీతో దీక్ష విరమించిన బాధితులు**







నీల గిరి వార్త వికారాబాద్ రంగారెడ్డి. జిల్లా.ప్రతి నిది
న్యాయం కోసం నినదించిన గొంతులు.. హక్కుల కోసం అలుపెరగని పోరాటం.. వంద రోజులకు పైగా సాగిన ఆకలి దీక్ష! ఎండ తీవ్రతను లెక్కచేయలేదు.. వర్షాన్ని చూసి వెనకడుగు వేయలేదు.. పండుగల ఆనందాన్నీ పక్కనపెట్టారు.. తమకు న్యాయం జరగాలనే ఒకే ఒక్క ఆశతో నిరాహార దీక్షను కొనసాగించారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్ రెవెన్యూ సర్వే నంబర్ 151లో 60 గజాల స్థలాలకు సంబంధించిన సమస్యపై పోరాడుతున్న బాధితులకు శుక్రవారం శుభ పరిణామం ఎదురైంది. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి భీం భరత్ చొరవతో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన బాధితులకు న్యాయం చేస్తామన్న హామీ లభించింది.

**వంద రోజుల నిరీక్షణ.. పేదల కన్నీటి వ్యథ!**

రోజులు గడుస్తున్నాయి.. దీక్ష కొనసాగుతోంది.. అయినా సమస్యకు పరిష్కారం కనిపించకపోవడంతో బాధితుల ఆవేదన అంతకంతకూ పెరిగింది. తమకు న్యాయం చేయాలంటూ ఎన్నో కష్టాలను భరిస్తూ పోరాటాన్ని కొనసాగించారు. ఈ నేపథ్యంలో బాధితుల సమస్యను భీం భరత్ మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లారు. బాధితులతో కలిసి మంత్రిని కలిసిన ఆయన, వారి ఇబ్బందులను వివరించడంతోపాటు న్యాయం చేయాలని కోరారు.

**బాధితుల గోడు విన్న మంత్రి.. న్యాయం చేస్తామని హామీ!**

వంద రోజులకు పైగా నిరాహార దీక్ష చేస్తున్న బాధితులు తమ పేదరికాన్ని, కష్టాలను, ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి విన్నవించారు. వారి విజ్ఞప్తులపై స్పందించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి, హిమాయత్‌నగర్ 60 గజాల బాధితులకు అతి త్వరలో న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. దీంతో తమ సమస్యకు పరిష్కారం లభిస్తుందనే ఆశ బాధితుల్లో చిగురించింది.

**భీం భరత్ చొరవతో దీక్షకు ముగింపు!**

మంత్రి హామీ అనంతరం భీం భరత్ నిరాహార దీక్ష స్థలికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. మంత్రితో జరిగిన భేటీ వివరాలను వారికి తెలియజేసి, ఇచ్చిన హామీపై భరోసా కల్పించారు. ఆయన విజ్ఞప్తితో బాధితులు వంద రోజులకు పైగా కొనసాగిస్తున్న నిరాహార దీక్షను విరమించారు. తమ సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లి, హామీ లభించేలా కృషి చేసిన భీం భరత్‌కు బాధితుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , మాజీ అధ్యక్షులు మానయ్య , మొయినాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్య నారాయణ , మున్సిపల్ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి , మాజీ జడ్పీటీసీ భాస్కర్ , మల్లేష్ యాదవ్ , వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి , హిమాయత్ నగర్ మాజీ సర్పంచ్, కౌన్సిలర్ లు , గణేష్ గౌడ్ , కరణ్ , బిక్షపతి , చిలుకూరు రాజు , పార్టీ సీనియర్ లీడర్లు, హిమాయత్ గ్రామస్తులు ఉన్నారు.....

# దేవరకొండలో రావణ దహన ,శమీ పూజ ఏర్పాట్లను పరిశీలిస్తున్న దసరా ఉత్సవ కమిటీ

## ఆధ్యాత్మిక శోభ పలు సంస్కృతిక కార్యక్రమాలు

దేవరకొండ నీలగిరి వార్త .,దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ఈనెల 20 జరిగే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని శమి పూజ ,రావణ దహన కార్యక్రమాన్ని దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆనవాయితీగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం దసరా ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడుతూ దసరా పర్వదినం రోజున వేలాదిగా జూనియర్ కళాశాల ఆవరణకి తరలివచ్చే పట్టణ ప్రజలకు దేవరకొండ మున్సిపాలిటీ విద్యుత్ కాంతులు, మైదానం పరిశుభ్రత, రావణ దహన స్థల పరిశీలనతో పాటు శమీ పూజ కు అనువైన స్థలాన్ని పరిశీలించారు .ఈ సందర్భంగా దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు సిరందాసు కృష్ణయ్య మాట్లాడుతూ దసరా పండగ రోజు కన్నుల పండుగగా జరిగేటువంటి రావణ దహనం శమీ పూజ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. చిన్నారులతో దేవతామూర్తుల వేషధారణ భారతీయ నృత్యాలు ఆధ్యాత్మికమైన ప్రసంగాలతో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

రావణ దహన సెమీ పూజకు వేలాదిగా తరలిరావాలని కోరిన దసరా ఉత్సవ కమిటీ



దేవరకొండ పట్టణంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించేటువంటి రావణ దహన శమీ పూజా కార్యక్రమంలో భక్తులు విశేషంగా హాజరై కార్యక్రమాలను తిలకించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు ,అధ్యక్షులు పగిడిమర్రి రఘురాములు, ప్రధాన కార్యదర్శి నక్క వెంకటేష్ యాదవ్ , కోశాధికారి సిరందాసు కృష్ణయ్య, కమిషనర్ రామదుర్గారెడ్డి, దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి , మున్సిపల్ ఏఈ రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్ నాగేశ్వరరావు ,జల్లా భాస్కర్, మసన మణిదీప్, పగిడిమర్రి సతీష్, వస్కుల సుధాకర్, చనిపోతే ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31న జల్స సిరతున్ నబీ సభ



దేవరకొండ నీలగిరి వార్త, ఈద్గా కమిటీ, మదర్సా మిస్బా ఉల్ ఉలుమ్, జమియాత్ ఉలేమా ఏ హింద్ దేవరకొండ శాఖ ల ఆధ్వర్యంలో ఈ నెల 31న శనివారం నాడు దేవరకొండ పట్టణం లోని స్థానిక ఆఖ్సా మస్జీద్ ( చిన్న దర్గా ) లో 36వ జల్స సీరతున్ నబీ సభ నిర్వహిస్తున్నట్లు ఈద్గా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ అజీమోద్దీన్, యండి ఇలియాస్ పటేల్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వారు మాట్లాడుతూ ఈ యొక్క సీరతున్ నబీ జల్సాలో పలు జంటలకు సామూహిక వివాహాలు జరుగుతాయని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 3 వేల మంది జల్సా లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక మత పెద్దలు, ఆరిఫ్ బిల్ల హాజ్రత్ మౌలానా షా జమాలుర్ రెహమాన్ సాహెబ్ విచ్చేస్తున్నారని.. ప్రత్యేక ఆహ్వానితులుగా హాజ్రత్ మౌలనా సయ్యద్ షా ఎహెసానుద్దీన్ సాహెబ్ ఖాస్మి, ముఖ్య అతిథులుగా హాజ్రత్ ముఫ్తి అబుబక్కర్ జబెర్ ఖాస్మి సాహెబ్, మరియు హాజ్రత్ ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ సహాబ్ ఖాస్మి దామత్ బరకాతహుమ్ లు విచ్చేస్తున్నారని తెలిపారు. సిరతున్ నబీ సభ కు హాజరయ్యే ప్రతి ఒక్కరికి భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు

ఈ యొక్క జల్సాకు సహకరిస్తూ చేయూత నందిస్తున్న ప్రతి ఒక్కరికి కమిటీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో గౌరవ అధ్యక్షులు ఎండి షబ్బీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు ఎండి ఖదీర్ సాలార్, ఎండి షబ్బీర్, సభ్యులు యండి ఖుద్రతుల్లా, ఎండి సలీం ఎండి ఖాజమైనుద్దీన్, సయ్యద్ దస్తగీర్, జమీన్ అలీ, ఎండి ముజీబ్, ఎస్.కె బురాన్, ఎండి షకిల్, ఇల్యాస్ బాబా, సయ్యద్ అజీజ్, మహ్మద్ అఫ్రోజ్, జాఫర్ ఖాన్, ఎండి ఖలేఖ్, ఎండి ఖైసర్, మంజూర్, షఫీ ఉల్లా, ఎస్.కె అజ్మత్, జాకీర్, ఇస్మాయిల్, ఖాజా భారీ, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# డిండి రైతులకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు.. సీఎండీ హామీ!

## రైతుల పంటల రక్షణకు ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక చొరవ

## పెండింగ్ డీటీఆర్‌ల విడుదలకు విజ్ఞప్తి.. తాత్కాలిక ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు హామీ

దేవరకొండ నీలగిరి వార్త

డిండి రిజర్వాయర్‌లో నీటి నిల్వలు తగ్గడంతో పంటలను కాపాడుకునేందుకు వ్యవసాయ బోర్లపై ఆధారపడుతున్న రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై స్పందించిన సీఎండీ, అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.డిమాండ్ డ్రాఫ్ట్‌లు చెల్లించి ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న రైతులకు పెండింగ్‌లో ఉన్న డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే విడుదల చేసి ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలను కాపాడుకునేందుకు అత్యవసరంగా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. డిండి రిజర్వాయర్‌లో నీటి మట్టం తగ్గడంతో రైతులు బోరు బావులపై ఆధారపడాల్సి వస్తోందని, ఈ సమయంలో విద్యుత్ లోడ్



సమస్యలు ఎదురైతే పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే వివరించారు. రైతులకు వ్యవసాయ విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా, అవసరమైన చోట అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు.ఎమ్మెల్యే బాలు నాయక్ విజ్ఞప్తిపై సీఎండీ సానుకూలంగా స్పందిస్తూ, రైతుల అవసరాలను పరిశీలించి అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతుల పంటలను కాపాడేందుకు విద్యుత్ శాఖ అధికారులు ప్రాధాన్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు.

ఈ కార్యక్రమంలో డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# చింతపల్లి శ్రీ సాయిబాబా దేవాలయంలో కొనసాగుతున్న శరన్నవరాత్రి వేడుకలు

చింతపల్లి దేవరకొండ నీలగిరి వార్త

శ్రీ సాయిసన్నిధిలో శరన్నవరాత్రి వేడుకలలో ఆరవ శుక్రవారం

శ్రీ మహాసరస్వతీదేవి అవతారం ఉదయము 9 గంటలకు సరస్వతీ దేవికి పంచామృతాలతో అభిషేకం జరిగింది. ఉదయం 10 గంటలకు కుంకుమార్చన మరియు లలితా సహస్రనామ పారాయణము జరిగింది. అనంతరం బాబాగారికి మధ్యాహ్న హారతి తర్వాత 108 కలశాలతో పలురకాల పండ్లతో అభిషేకం తదుపరి కుమారి వనపర్తి వెంకట నాగసింధు చే సీతారామ కళ్యాణం హరికథా గానం జరిగినది. ఈ సందర్భంగా ఆలయ



అధ్యక్షులు మంచి కంటి ధనంజయ మాట్లాడుతూ అమ్మవారి కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని దేవాలయాన్ని సందర్శించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వూరు మున్సిపాలిటీలో ప్రారంభమైన నామినేషన్ల పర్వం.. పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు మున్సిపాలిటీలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైంది. వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రచురించిన అనంతరం, మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం మొదలైంది. ఈ నామినేషన్ల ప్రక్రియ ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగుతుందని మున్సిపల్ కమిషనర్ సందీప్ తెలిపారు. అక్టోబర్ 16న చైర్మన్ లేదా వార్డు సభ్యుల స్థానాలకు ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదని, రానున్న 17, 18 తేదీలలో నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుందని ఆయన వెల్లడించారు. ఏ పార్టీవారైనా వచ్చి వార్డు సభ్యులు మరియు మున్సిపల్ చైర్మన్ పదవులకు నామినేషన్లు వేసుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. మున్సిపల్ కమిషనర్ సందీప్ ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల నేపథ్యంలో కొవ్వూరు పట్టణంలో పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్, డీఎస్పీ దేవకుమార్



ఆదేశాల మేరకు కొవ్వూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టణ సీఐ విశ్వం, ఎస్సై జయరాజు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. నామినేషన్ల దాఖలుకు వచ్చే నాయకులు, కార్యకర్తలు మరియు సాధారణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బారికేడ్లను ఏర్పాటు చేసి పకడ్బందీ చర్యలు తీసుకున్నారు.

# కొవ్వూరులో భవానీ భక్తుల కోసం'పాత్ ఫౌండేషన్' అన్నదానం, ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి కొవ్వూరు గోదావరి గమన్ బ్రిడ్జి టోల్ ప్లాజా వద్ద విజయవాడకు కాలిబాటలో వెళ్తున్న భవానీ భక్తుల కోసం 'పాత్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ప్రత్యేక వసతులు కల్పించారు. పాత్ ఫౌండేషన్ మేనేజర్ వై. సతీష్ పర్యవేక్షణలో భక్తుల సౌకర్యార్థం ఉదయం టిఫిన్, మధ్యాహ్నం మరియు సాయంత్రం వేళల్లో టిఫిన్ వసతిని ఏర్పాటు చేశారు. మరియు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు దీక్షా విరమణకు కాలినడకన కదిలే భక్తులకు మార్గమధ్యంలో ఎలాంటి అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతో ఫౌండేషన్ సభ్యులు ఈ సేవలను అందిస్తున్నారు. ఈ ఏర్పాట్లతో పాటు, సుదీర్ఘ నడక వల్ల




అలసిపోయి కాళ్ల నొప్పులు, బొబ్బలతో ఇబ్బంది పడుతున్న భక్తుల కోసం ప్రత్యేకంగా ప్రథమ చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరమైన మందులు, ఆయింట్‌మెంట్లను అందజేస్తున్నారు. అలాగే నడకదారిలో భక్తుల దాహార్తిని తీర్చేందుకు చల్లటి మజ్జిగ, మంచినీటి సరఫరాను నిరంతరం అందుబాటులో ఉంచుతూ నిర్వాహకులు భవానీ భక్తుల పట్ల తమ భక్తిని చాటుకుంటున్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా దసరా నవరాత్రి వేడుకలు. అమ్మవారిని దర్శించుకున్న కోన శ్రీనివాస్





కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో దసరా నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవం గా, ఆధ్యాత్మిక శోభతో కొనసా గుతు న్నాయి. కొవ్వూరు ఆర్యవై శ్య సంఘం ఆధ్వర్యంలో మరి యు సంఘం అధ్యక్షుడు నాళం శ్రీనివాస్ పర్యవేక్షణలో ఈ వేడు కలు అత్యంత ప్రతిష్టా త్మకంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు విద్యాప్రదాత అయిన శ్రీ సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ పవిత్ర దినం సందర్భంగా నిర్వహించిన వేడుకలకు ఇంట ర్నేషనల్ వైశ్య ఫెడ్రేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కోనా శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భ ంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండా లని, సకల జనులు ఆయురా రోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుం టూ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. దిసభ్య కమిటీ సభ్యులు కంతమణి రామకృష్ణ, దాయన రామకృష్ణ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. సరస్వతి దేవి అవతారం కావడంతో కొవ్వూరు పట్టణంలోని విద్యార్థులు, యు వత అధిక సంఖ్యలో ఈ పూజా కార్యక్రమంలో ఉత్సా హంగా పాల్గొన్నారు. చదువుల తల్లిని దర్శించుకుని, తమకు మంచి విద్యాబుద్ధులు, జ్ఞాపకశక్తిని ప్రసా దించాలని వేడుకుంటూ ప్రత్యేక అర్చనలు జరిపించారు. విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరా వడంతో కళ్యాణ మండపం ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావర ణంతో కళకళలాడింది. రాష్ట్ర ఐవీఎఫ్ అధ్యక్షులు కోన శ్రీనివా స్ ఐవీఎఫ్ రాష్ట్ర వాసవి సేవాద ళ్ ఉపాధ్యక్షుడిగా కొల్లిపర శ్రీను, తూర్పుగోదావరి జిల్లా వాసవి సేవాదళ్ ఉపాధ్యక్షుడిగా రాంబా బును నియమించి, వారికి నియా మక పత్రాలను అందజేశా రు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసా దాలు అందజేశారు .. ఈ కార్యక్రమంలో అనిల్ సూర్య, గ్రాండే ప్రవీణ్, కంకటాల రాం బాబు, కాకిరాల సురిబాబు ఎమ్.బి.ఎస్. ప్రసాద్, కొత్త సోమయ్య, గ్రాండే విశ్వనాథ్, రేపాక శ్రీనివాస్, కొత్త నాగరాజ పాండురంగారావు, మద్దుల సత్యనారాయణ మట్టే ప్రసాద్ సాయిరాం ప్రసాద్. ఆర్యవైశ్య సంఘ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

Printed , Published AND Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V. M. PRINTER'S Plot no 108,Shivashankar Colony , Kuntloor (v ), Abdullapurmet (m), Rangareddy district, Telangana. Published at V. M. PUBLICATIONS,plot no 108,Shivashankar colony, Kuntloor (v), Abdullapurmet (m), Rangareddy district, Telangana state. Pin: 501505.
Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO : APTEL : 31957 / 2009. CELL NO : 9676549223.